(రేవ పేజీ తరువాయి)

వ్యంగ్యంగా. అయినా అతని మనసులో ఓ మూల బాధగానే వుంది

"అతడొక అమాయకుడు అతడ్ని చూస్తే నాకు జాలేస్తుంది అది సరే.... అతని గొడవ వదిలెయ్! మీ వాళ్లు నీ కోసం ఏవో సంబంధాలు చూస్తున్నారని విన్నాను నిజమేనా?" అంది "నిజమే! నేనుమాతృం గట్టిగా. చేసుకోనని చెప్పేశాను కానీ, మా నాన్న బలవంతంవల్ల వచ్చిన సంబంధ మలా చూచి, పిల్ల బాగుండ లేదని వొంకతో తిరుగ గొడ్తున్నాను" అన్నాడు రాజారావు "ఎంత కాలం యిలాగ? మరి.... మన విషయం మీ నాన్న గారితో ఎప్పుడు చెపాపు రాజా!" అంది రమణ లాలనగా. "చెప్పాగా!..... ఈ సంవత్సరం పైనలియర్ అయిపోయిందంటే మా నాన్నతో నేనటనే చెప్పేసి మన వివాహం ఏర్పాటు చేయిస్తాను" అన్నాడు రాజారావు ఆమెకు సమాధానంగా.

"పిక్చర్‌కు పోదామా?" అన్నాడు

"ఓ!....." అంది రమణ లేచి నుంచుంటూ.

"మరి..... మీ యింట్లో....." పగంలోనే ఆగిపోయాడు రాజారావు

"ఓ..... అదా నీభయం—ఇంట్లో ముందుగానే జాగ్రత్త పడ్డాను. మా కాలేజీలో వాటకాలున్నాయి రాత్రి వదింటి కొస్తాను, అని చెప్పాను" అంది రమణ సంతోషంగా

"నాకు తెలుసు....నువ్వుముందుగానే అన్ని ఏర్పాట్లూ చేసుకుంటావని" అన్నాడు రాజారావు నవ్వుతూ.

ఇద్దరూ బయలుదేరారు పార్కు నుంచి.

* * *

"హల్లో....నమస్తే!" అన్నాడు శ్రీనివాసరావు. స్నేహితురాలితో కలసి, మొదటి ఆట సినిమానుంచి వస్తున్న రమణను చూసి

"నమస్తే....?" అని తిరుగు నమస్కారాన మిచ్చింది రమణ

"కులాసాగా వున్నారా?" అని ప్రశ్నించాడు.

"మీ దయవల్ల కులాసాగా నే వున్నాను" అంది.

"మీరు పాప్ అయ్యారా?" అన్నాడు శ్రీనివాసరావు

"పాసయ్యానండి....మీరు?" అని తిరుగు ప్రశ్న వేసింది రమణ

"పాసయ్యానండి!" అన్నాడు శ్రీనివాసరావుఆనందంగా. సంగాత్మ్య లేవన్ను చెప్పింది రమణ.

"కాంక్షు!" అన్నాడు శ్రీనివాసరావు.

"చూడండి .... మీరీవిధంగా వెంట బడటం ఏమీ బాగాలేదు!" అంది రమణ కొంచెం మందలింపు ధోరణిలో.

"నే నిప్పుడేం చేశానండి....మీరంత బాధపడటానికి?" అన్నాడు శ్రీనివాసరావు బాలిగా.

"ఇంకా ఏం చెయ్యాలండి! ఇలా వెనక వస్తే చాలదూ? ఎవరైనా చూసే ఏమనుకుంటారు? మా తీవిగా లేదా మౌనాయో కొంచెమైనా ఆలోచించారా? మీరూ చదువుకున్న వారేగా!" అని సమాధానంకోసం ఎదురు చూచింది రమణ.

శ్రీనివాసరావు మౌనం వహించాడు.

రమణ "దయచేసి ఇంకఎప్పుడూ వంకరించకండి. ఇలా అన్నానని ఏమీ అనుకోకండి" అనేసింది.

"మంచిదండి!" అన్నాడు శ్రీనివాసరావు ముందుకు సాగిపోతూ బాధగా.

* * *

రాజారావు తండ్రి రంగారావుగారు. ఆయన భార్య పేరు కనకమ్మ. రంగారావుగారు కాలేజీ ఆఫీసులో హెడ్ గుమాస్తాగా పని చేస్తున్నారు.

రమణ యింటి ఎదురుగా వున్న డాబాలో రంగారావుగారు కుటుంబంతో వుంటున్నారు

రమణ రంగారావు గారింటికెళ్లింది. "కనకమ్మగారూ!" అని పిలిచింది. "లోపలుకురా రమణా! బయటనుంచే పిలుస్తున్నావేమిటి?" అంది కనకమ్మగారి కంచుకంఠం వంటింట్లో నుంచి

రమణ లోపలకు వెళ్లింది. "కనకమ్మగారూ! మీ వినిమయిషి రాలేదాండి?" అని అడిగింది

"రాలేదమ్మా!"అంది కనకమ్మగారు

"అయితే.... వెళ్లొస్తానండి!" అంది రమణ బయలుదేరుతూ.

"కాసేపు కూర్చోవమ్మా!" అని, "మీ అమ్మగారేం చేస్తున్నారేమిటి?" అంది కనకమ్మగారు,

"మా అమ్మ ఇప్పుడే వంట మొదలు పెట్టిందండి!" అంది రమణ.

మీ అమ్మతో-మా రాజాకి సంబంధం స్థిరపరచామని చెప్పమ్మా!"

"పెళ్లి కూతు రెవరండి?" అంది ఆతృతగా రమణ మధ్యలో అడ్డంవచ్చి.

"కాకినాడలో ఒక డాక్టరు గారి అమ్మాయి. అబ్బాయి కూడా చూశాడు పిల్ల నచ్చింది వీలైతే రేపు మామమానంలోనే ముహూర్తం పెట్టించేద్దామను కొంటున్నాం" అంది ఆవిడ

రమణ తూలి ముందుకు పడబోయి గుమ్మం పట్టుకొని ఆగింది. అదిచూచి, కనకమ్మగారు కంగారుగా "ఏమమ్మా, ఒంట్లో బాగాలేదా?" అంది

"బాగానే వుందండి!....కొద్దిగా పైత్యంచేసి....కళ్లుతిరిగాయి. అంతే.... వెళ్లొస్తానండి!" అంది రమణ నవ్వటానికి ప్రయత్నిస్తూ

"మీ అమ్మతో చెప్పమ్మా! వీలైతే సాయంకాలం ఒకసారి రమ్మను" అంది కనకమ్మగారు.

"అలాగేనండి!" అంటూ త్వరత్వరగా వెళ్లిపోయి రమణ అక్కడనుంచి.

* * *

కిటికీలో కూర్చుని దీర్ఘాలోచనలో మునిగి వున్న రమణకు ఒక చిన్న గులకరాయి వచ్చి తగిలింది ఆ వెనుకనే "రమా!" అన్న సన్నని పిలుపు కూడా వినవచ్చింది రమణ ముఖం ప్రక్కకు తిప్పుకొంది

"ఈ ఉత్తరం చదవుకో" అంటూ మడిచి వున్న ఒక కాగితాన్ని లోపలకు వేశాడు. రాజారావు

ఆమె ఉత్తరం తీసుకోవటానికి కొంత సేపు సంశయించింది. చివరకు తీసుకొని ఉత్తరాన్ని తెరచింది.

"రమా!

నిన్నటి కథ అలా పిలచే అర్హతకోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ఈ ఉదయమే కాకినాడ నుంచివచ్చాం. నేనూ మా నాన్నాను. అక్కడ ఒక సంబంధం చూచాం. అది అన్ని విధాలా మా నాన్నగారికి నచ్చింది. నాచేత బలవంతంగా ఒప్పించారు. ఒప్పుకోక తప్పలేదు. ఏం చెయ్యను? విధి మనకు ప్రతికూలమైనప్పుడు మనం చేయగలిగే దేమీ వుండదు. ఇక విషయాలన్నీ వివరంగా వ్రాయలేను. సాయంకాలం పార్కులో రోజూ మనం కూర్చొనే చోటికి రా. బహుశః నాపై ప్రయోగించి, రావటం మానుతావేమో! దయచేసి. ఇదే మాత్రం చెయ్యకు నీకు పరిస్థితులను వివరించలేక పోయానే అనే వ్యథతో జీవితాంతం నన్ను కుమిలేలా చెయ్యకు సాయంకాలం తప్పకుండా వస్తావని నమ్ముతున్నాను.

"రాజా"

ఉత్తరం చదువుకొంది రమణ, మరో మారు చదివింది. సాయంకాలం పార్కుకు వెళ్లటమో-మానడమో నిర్ణయించుకోలేకపోయింది చాలసేపు. చివరకు "నీకు పరిస్థితులను వివరించలేకపోయానే అనేవ్యథతో జీవితాంతం నన్నుకుమిలేలా చెయ్యకు" అనే వాక్యం ఆమెను పార్కుకు వెళ్లటానికే కృతనిశ్చయురాల్ని చేసింది

"నువ్వు రావేమోనని భయపడ్డాను, అన్నాడు అంతవరకూ ఆమెరాకకోసం ఎదురుచూస్తున్న రాజారావు రమణతో. ఆమె ఏమీ సమాధానమీయలేదు. వచ్చి కూర్చుంది.

"నాని నా హం నిశ్చయమైందని మ అమ్మ చెప్పిందికదూ!" అన్నాడు రాజారావు

రమణ మౌనంగా వూరుకొంది.

"ఉదయం మాఅమ్మ చెపుతూంటే లోపల గదిలోంచి విన్నాను." ఆమె కళ్లల్లో నీళ్లు నిలిచాయి. ప్రక్కకు తిరిగి కళ్లు తుడుచుకుంది. డాక్టరుగారి తండ్రి మా నాన్న గారిని చిన్నప్పుడు చదివించి వృద్ధిలోకి తీసుకొచ్చారట. ఆయన మా నాన్నను తన కన్న కొడుకుతో సమానంగా చూచేవారట. అందుకని ఆ సహాయానికి కృతజ్ఞతగా డాక్టరుగారి అమ్మాయినిని నేను వివాహం చేసుకోవాలని, నిర్ణయించారు, మా నాన్నగారు,

రాజారావు కొంచెంసేపు ఆగేడు. ఆమె ఒకనిట్టూర్పు విడిచింది. అతడు మళ్లీ ప్రారంభించాడు—"డాక్టరు గారికి ఇద్దరూ కూతుళ్లు. పెద్దమ్మాయి బి.ఏ. పాసైంది. చిన్నమ్మాయి స్కూలు ఫైనలు చదువుతోంది అ అమ్మాయిని నేనుకోమన్నారు నన్ను. పెద్దమ్మాయి నైతే చేసుకుంటా నన్నాను. వాళ్లు అంగీకరించరనే నమ్మకంతో. కాని.... వాళ్లు ఒప్పుకున్నారు, నా అదృష్టం బాగుండక"

ఆమె లేచి వెళ్ళటానికి ఉద్యుక్తురాలైంది.

ఏహుళ..... ఇదే మన ఆఖరి .... ఆతడింక మాట్లాడలేక పోయాడు.... ఆమె పొర్లివచ్చే కన్నీరు బావుకుంటూ వెళ్లిపోయింది.

రాజారావు ఆమె వెళ్లిన వైపు చూస్తూ చిరునవ్వు నవ్వుకుని, జేబులోంచి సిగరెట్టు పెట్టె తీశాడు.

* * *

"ఏమేక్! ఇలారా! ఓ శుభవార్త విమరుగా రెండడుగులు ముందుకు అంటూ వంటింట్లోని భార్యను కేకవేశారు జగన్నాథంగారు కోటు విప్పుకుంటూ.

"ఏమిటండి-ఆ శుభవార్త" అంటూ చేతిని చెంగుకి తుడుచుకుంటూ వచ్చింది సుందరమ్మ.

"మన.... రమణకి మంచి సంబంధం వచ్చిందే," అన్నారు. జగన్నాథంగారు సంతోషంగా.

"ఏవూరండి..... అబ్బాయి ఏం చేస్తున్నాడు?" అంది సుందరమ్మగారు ఆతృతగా

"బెజవాడలో వెంకటాప్రవూగారని, ఓ పెద్ద పేరున్న ప్లీడరుగారి అబ్బాయి అబ్బాయి ఎమ్.బి.బి.ఎస్. ఆఖరి సంవత్సరం చదువుతున్నాడు. వాళ్ల దిమంచి సాంప్రదాయంగలకుటుంబం ఆస్థికూడా బాగానేవుంది అబ్బాయి చాలా బుద్ధిమంతుడేట తెలివైనవాడట. వాళ్లు అమ్మాయిని చూడటానికి వస్తారట. రేపు ఆదివారం. విదియనాటికి వస్తున్నామని వ్రాశారు" అన్నారు జగన్నాథంగారు, గుక్క తిప్పుకోకుండా.

"మీరు చెప్పినవన్నీ బాగానే వున్నాయి. మరి.....అబ్బాయి ఎలా వుంటాడో!" అంది సుందరమ్మగారు సందేహంగా.

"నిజం చెప్పాలంటే..... అబ్బాయి చాలాఅందంగా వుంటాడు ఏలాగైనా మన శాస్త్రిగారు తెలివైనవాడు. ఇదిగో....ఫోటోకూడా తెచ్చాడు" అంటూ భార్యకు ఫోటో ఒకటి అందించారు. జగన్నాథంగారు

సుందరమ్మ ఫోటోచూసి, సంతృప్తిగా. "బాగానే వున్నాడండి!" అంది.

* * *

వధువు, వరుడు వీటిలో మీద కూర్చున్నారు. బ్రాహ్మణులు మంత్రాలు చదువుతున్నారు. ప్రక్కన మంగళ వాయిద్యాలు మోగుతున్నాయి ముహూర్తానికి ఇంకా కొన్ని క్షణాలు సమయముంది.

"ఆపండి" అన్నారు వెంకటాప్రవుగారు తీవ్రస్వరంలో, పెళ్లంటనే హడావుడిలన్నీ ఆగిపోయాయి. బ్రాహ్మణులు తమ కంఠాలను ఆదుపులోకి తెచ్చుకున్నారు

ఈ పెళ్లి "జరగటానికి వీల్లేదు" అన్నారు వెంకటాప్రవుగారు కచ్చితంగా.

"ఏమిటండీ?.... ఏం జరగిందిప్పుడు" అన్నారు. జగన్నాథంగారు ఆతృతగా.

"ఇంకా ఏం జరగాలండీ? .....జరిగింది చాలదూ?" అన్నారు వెంకటాప్రవుగారు చెలరేగి.

జగన్నాథంగారు కొంచెం చిరాకుగా" సంగతి చెప్పకుండా ఏమిటండి-ఆ ఆవేశం?" అన్నారు.

వెంకటాప్రవుగారి కోపం ద్విగుణీకృతమైంది,

"చెప్పేదుకేముందండి ..... మీ అమ్మాయి, నిన్న మొన్నటి వరకూ ఒక కాలేజీ కుర్రాడితో గ్రంథం నడిపిందనే విషయం మాకిప్పుడే తెలిసింది. చూశారా? ఇంతకన్నా ఇంకా ఏమన్నా కావాలా?" అన్నారు.

"చూడండి బావగారూ.....ఎవరో గిట్టనివాళ్లు మీకలా చెప్పివుంటారు. ఇలాంటి వన్నీ నమ్మి....."

జగన్నాథంగారి మాట మధ్యలోనే తుంచివేసి, "ఎలాంటి వన్నీ నమ్మమంటారు? మీరు చెప్పేవన్నీ నమ్మమంటారా? ముందర మేమూ, ఎవరో కిట్టని వాళ్లు కల్పించారనుకున్నాం. కాని.....యిక్కడే చదువుతున్న మా బంధువులబ్బాయి ఒకడు చెప్పాడు. ఇంకా చాలామంది చెప్పారు. మాపిల్ల వాడికి పెళ్లికాదనే భయం మాకేం లేదు. ఇంక మేం వెళ్తాం. అబ్బాయి.... నిశ్చయం..... లేదనో! పోచాం..... ఏదో..... సంప్రదాయంగల కుటుంబమనుకున్నాను ఆ శాస్త్రిగారి ఆఫోరింపువిని" అన్నారు. వెంకటాప్రవుగారు.

"బావగారు!" అన్నారు జగన్నాథంగారు బాధ్యేయపడుతూ.

ఇంకా ఏం బావగారు..... అని వేశారు వెంకటాప్రవుగారు.

"చూడండి....పీటలమీద పెళ్లిచెడిపోతే మళ్లీ మా అమ్మాయికి వివాహం కాదు. ఆడపిల్ల తండ్రిని బ్రతిమాల్తున్నాను" అంటూ చేతులు వుచ్చుకున్నారు జగన్నాథంగారు.

చేతులు విదిలించేసుకొని కొడుకు రెక్కపుచ్చుకొని, బయటకు తీసుకెళ్లే వెంకటాప్రవుగారు.

"బావగారు!....." అంటూ వెనుకనే బయలుదేరారు. జగన్నాథంగారు

"ఆగండి." అని వినిపించిందొక కంఠం

జగన్నాథంగారు అచేతనంగా నిలబడిపోయారు.

శ్రీనివాసరావు ఆయన దగ్గరకు వచ్చాడు." మీకు అభ్యంతరం లేకపోతే మీరూ మీ అమ్మాయి అంగీకరిస్తే.... ఈ ముహూర్తానికే మీ అమ్మాయిని నేను వివాహం చేసుకుంటాను. నేనూ మీ కులం వాడినే .... కాదా అంటే.... మీ అంత సిరిమంతుడ్ని మాత్రం కాదు అన్నాడు. జగన్నాథంగారుఆశ్చర్యంగా ఆతడి ముఖంలోకి చూచారు. "నే నే మైనా పొరపాటు మాట్లాడివుంటే .... క్షమించండి. అంటూ వెనుదిరిగాడు శ్రీనివాసరావు.

జగన్నాథంగారు తెరుకుని "అబ్బాయ్! ఇటురా నాయనా!" అన్నారు.

శ్రీనివాసరావు దగ్గరకు వచ్చాడు.

"చూడు నాయనా! నేనుడిలా సమయానికి వచ్చి, నా పరువు కాపాడేవు. నీ వంటి అల్లుడ్ని పొందటం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాను" అన్నారు. జగన్నాథంగారు.

రమణ తలఎత్తి, కళ్లు తుడుచుకొని చూచింది.

ఆమె బాటుకళేంద్రు కాంతితో నిండాయి. ఆమె రెండు చేతులు ఎత్తి నమస్కరించింది.

తెలుగునాట సంక్రాంతిశోభ

మాయ తెలియని మనస్సు

చైనా యుద్ధ విరమణ కారణాలు

(3వ పేజీ తరువాయి)

మన సైనికులు పోరాటం తొలి రోజుల నుంచీ కూడా వెంకింగ్ ప్రభుత్వం వేసుకున్న లెక్కలన్నిటినీ భగ్నం చేస్తూనే వచ్చారు ఇందుకు ఒక్క ఉదాహరణ తీసుకుందాం.

ముట్టమొదట చైనావారి దాడానికి గురిఅయినవారు అస్సాంరైఫుల్స్ దళంవారు వీరు పూర్తిగా సైనిక సిబ్బందికూడా కాదు. ఒకరకం సరిహద్దు పోలీసులుసరిహద్దులవెంబడిఅక్కడక్కడ కొన్నిచోట్ల వీరినిఅట్టిపెడుతూంటారు సాధారణంగా వారి సంఖ్యాబలం స్వల్పం అయినాకూడా వీరు ఎంతో అమోఘంగా చైనావారినిఎదిరించిపోరాడారు చైనావారిదాడిలోఅమొదటఉన్న అక్కసును అణగద్రొక్కారు. యావత్తు తూర్పాన్య సరిహద్దు ఏజెన్సీ ప్రాంతాన్నీ వీలయితే ఇంకా దిగువ ప్రదేశాలని పూర్తిగా తుడిచిపెట్టెయ్యాలన్న చైనావారి ఊహలను భగ్నం చేశారు, ఈ అస్సాం రైఫుల్స్ దళంవారు మరొక ఉదాహరణ కూడా చెప్పుకోవచ్చు. వాలాంగ్ దగ్గర జరిగిన పోరాటంలో చైనావారు ఎంతో ఇరకాటంలో పడిపోయివారు. భారత భూభాగంలో ప్రతి అంగుళం మేరనేలనూ ఆక్రమించుకోవడానికి సైనిక బలగం ఆయుధ సామగ్రి ఆఖరయ్యే వరకూ పోరాడవలసి వస్తుందని తెలుసుకున్నారు. దాడి జరిపే సైన్యానికి ఇలాంటి పరిస్థితి అంటే ఎన్నటికయినా హడలెత్తించేదంగతే అంటే మనం మళ్లీ అసలు సమస్యకు వచ్చామన్న మాట. పైకి చూడటానికి చోద్యంగా కన్పించే ఈ ప్రశ్నకుసమాధానంకూడా చెపుతున్నా మన్నమాట. చైనా బలాలను కొంత ఉపసంహరించుకున్నారు. ఎందుకు

చెనక్కుతగ్గారూ అన్నది అసలు ప్రశ్న ఒక విషయం ఏమిటంటే మన సైనికులు బ్రహ్మాండంగా నిలబడి ఎదిరించి ప్రతిఘటించారు చైనా దాడిని

ఇలా జరుగుతుందని వారు ఊహించలేదు. ఇంకొకటి ఏమంటే ఈ ప్రదేశాన్ని మొదట్లో ఒకప్పుడు చైనావారికి అనుకూలంగా ఉన్నాయ్. కాని ఇప్పుడు అలాకాదు; చైనా బలాలే కనక పర్వత సీమలుదాటి మైదాన ప్రాంతాలలోకి ప్రవేశించి ఉన్నట్లయితే ధ్వంసమై పోతుంది వారి బలగం యావత్తూను. కారిఎత్తున ఒకసారి పరాజయం పొందారూ అంటే వారి గుండె నిబ్బరం సడలించలై పోయిఉండేది.

అడవులలో చెట్లూ పొదలూ లాంటివి మాటు పెట్టుకొని దెబ్బతీయటం, అపరిమితమయిన సంఖ్యాబలంతో వచ్చిపైన పడటం, మామూలుగా సైన్యాలు అటు ప్రక్కకు వెళ్లని ప్రదేశాలుగా చూసి అక్కడ సంఘర్షణలకు దిగటం, వీటన్నిటినీ మించి అవతలివారికి అనుమానం తగలకుండానే హఠాత్తుగావెళ్లి దుర్గాన్నానికి పూనుకోవడం, ఇవి చైనావారి యుద్ధతంత్రం ఇవన్నీ చేసి కూడా వారు శాశ్వతంగా ప్రణాళికను దక్కించుకోలేక పోయివారు. పరిస్థితులు తమకు ఎదురు తిరుగుతున్న సంగతిని వారు పసిగట్టారు.

మైదాన ప్రాంతాలలో గెరిల్లా పద్ధతి చాకచక్యం పనికి రాదు. నిష్ప్రయోజనం అయితీరుతుంది, చివరి మాట ఒకటి చైనా సైనికులు మన జవాన్ల మోనిరు కాదు ఎంతో తేడా వుంది. పై అధికారి ఒకడు పడిపోయినాడూ అంటే చైనా సైన్యానికి దిక్కుతోచదు. అయోమయం పాలయిపోతారు. కనక విషయం ఏమిటంటే ఆరంభంలో చైనావారికి అనుకూలంగా ఉన్న అంశాలు క్రమక్రమంగా తొలగిపోతున్నయ్. పూర్తిగా దెబ్బతినకుండా జాగ్రత్తపడాలంటే యుద్ధాన్ని మానివేయడమే సర్వోత్తమమయిన మార్గమని తెలుసుకున్నారు. అందుకే శాంతి శాంతి అంటూ కపట నాటకం ఆడుతూ ఎన్నో నయగారాలు పలుకుతూ యుద్ధాన్ని నిలిపివేశారు. చైనావారు.

కరిగే కలలు

కవీ! ఏం చేస్తున్నావ్! నీమీద నా కెంత కోపంగా ఉందో తెలుసా?.... లేకపోతే ఏమిటి నీ గొప్పన్!.... ఎంత నువ్వని పడిచస్తే మాత్రం, నీ ఇష్టం వచ్చినట్లుగ ఎంత కాలం ఆడిస్తావేమిటి?.... నేనేమైనా బొమ్మననుకు

వి. ఎస్. రమాదేవి

న్నావా!.... పెద్ద నువ్వే సర్వస్వం! నీవే శరణ్యం అనుకుంటున్నానని మహా విరగబిగుస్తున్నావులే....నీ అండ లేకపోతే నేను నిలవలేను కుంటున్నావేమో! నాకు నేను ఉండగలను లే....

"కోపం వచ్చిందా? ఎవరిమీద?" అని అడుగుతున్నావా హాయిగా ఇంకానాని? ఇంక ఎవరిమీద వస్తుంది. నీమీదే!.... "నా మీదా .... నేనెవర్నని నా మీద కోపం తెచ్చుకోవడం?" అంటున్నావా? ....నువ్వెవరివని కోపం తెచ్చుకుంటాను. నా కవివనే....లేకపోతే నా కేంపని.

"నీ కవినంటే" అంటున్నావా? ....నా కవినంటే కవివే, అంతే ఏమని చెప్పాలో తెలియడంలా నాకు...."ఓసి ఇంతేనా అని నవ్వుతున్నావ్ కదూ! పెద్ద "నవ్వేవులే...." కోపంతోపాటు, రోషంకూడా వచ్చినట్టుందే" అంటున్నావా? ఏమొస్తేనికెందుకు? నువ్వేమీ నన్నుచూచినవ్వక్కర్లేదు. "నాకు కాకపోతేఇంకెవరికికావాలి. నేను నీకవినిగా మరి" అంటున్నావా నిజమేలే....ఏదో వాగుతూ ఉంటాను! నువ్వేది వాగినా నేను వాగించేదేగా .... "నాకు బలే ముచ్చటగా ఉంటుంది. నువ్వు నా మీద అధికారం చలాయించడానికి ప్రయత్నిస్తే. అందుకని అప్పుడప్పుడు అలా అడుకుంటానుసుమీ!"అంటున్నావా! నా అజ్ఞానాన్నికూడా ఎంతఅందంగా కప్పిపుచ్చుకుంటావ్ కవీ నీవు "

కవీ! ఎంత ఆవేశంలో ఉన్నానను కున్నావ్!....నాకు నేనుగా నిలువలేక పోతున్నాను.... ఎన్నాళ్ళు నన్నిలా ఒంటరిగా వేరుగా పరీక్షిస్తావ్!.... పరీక్షకు మాత్రం అంతం లేదా? ఏమిటీ! ఎలా బాబూ నీతో.... కవీ ఎలా నీ నుండి దూరంగా ఉండను.... నీలో లీనమై పోయే మార్గమేది?.... గాలిలో హాయినై నిన్ను శాకనా! పూవు పరిమళాన్నై నిన్నలుముకోనా!.... చెప్పు మరి నన్ను నీ కెలా అర్పించుకోను?....

ఏమిటా చిరునవ్వు! అనును పాపం అంతా హాస్యమే నీకు! "ఏమిటంత జేలవయ్యావ్!" అంటున్నావా?.... పోనిద్దూ నీ ముందు ఎలా ఉంటే ఏం.... ఏ క్షణానికెలా ఉండాలి అని ఉంటే అలా ఉంటాను. నా కడ్డేమిటి?....

హాయిగ ఒళ్ళు విరిచుకున్నట్టుంటుంది అలా ఇష్టం ఒచ్చినట్టుగా ఉంటే నీ ముందు. అయినా నిజం చెప్పనా!ఒక్కొక్కసారి నీముందు గొప్పగా, తెలివిగా నటిద్దామని ప్రయత్నిస్తాలే.... ఎంత నీచేతిలో పావునని తెలిసినా, నా తెలివి తేటలు పడోగిద్దామని ప్రయత్నిస్తాను....నీవు మాత్రం ఏం తక్కువ వాడివి?.... చిరునవ్వు నవ్వుతూ నా పనిచేష్టలు చూసి చూడనట్టుగ గమనిస్తూ ఉంటావుగా.... అలా కొంతదూరం పోనిచ్చి ఒక్కసారిగా ఉప్పెనలో అయోమయంలో పడేస్తావ్. అంతే ఇక నీవు తప్ప నా కింకేమీ కనపడవు "ఎంత పచ్చిదాన్ని.... నీకు తెలియని తెలివితేటలు నా కెక్కడవి.... ఎంత అజ్ఞానంగా నాగొప్ప పదోఉందని చూపుతో పోయాను" అని నాలో నేను సిగ్గుపడతాను మేరు పర్వతం లాంటి నీ ముందు లజ్జతో తల దించుకుంటాను!

జాతీయ రక్షణనిధి సహాయార్థం

ఆంధ్రప్రదేశ్ కళాకారుల రక్షణనిధి సంఘం ఆధ్వర్యంలో

ప్రపంచ ప్రఖ్యాత నర్తకి

కుమారి కమల ఆమె సోదరీమణుల భరతనాట్య ప్రదర్శనాలు

జరుగుతాయి

జనవరి 16వ తేదీన
సా. 6-30 గంటలకు
సిర్పంపల్లిగాడి
నిజామాబాదు

జనవరి 18వ తేదీన
సా. 6-30 గంటలకు
భారతటాకీసు
మహబూబ్ నగర్

జనరల్ శ్రీనగేష్ ప్రధాన అతిథిగా ఉండడానికి దయతో అంగీకరించారు

జనవరి 22వ తేదీన సా. 6-30 గంటలకు

ప్రభుత్వ మహిళా కళాశాల థియేటర్

గుంటూరు

కలెక్ట రేట్లు, ప్రజా సంబంధాధికార్ల వద్ద టికెట్లు లభిస్తాయి

సంక్రాంతి శుభాకాంక్షలు !

నేడే చూడండి ! నేడే చూడండి !!

ఈగల్ ఫిల్మ్స్ వారి

ప్రొఫెసర్

(ఈస్ట్‌మన్ కలర్)

నటీనటులు: కమ్మీకపూర్, కల్పనా, లలితాపవార్, ప్రవీణ్ చౌదరి

సంగీతం : శంకర్ జైకిషన్ దర్శకత్వం : లేఖ్‌టాండన్

4వ సంయుక్త వారం !

రాయల్ -హైదరాబాద్ నటరాజ్ -సికిందరాబాద్

రోజు 3 ఆటలు : 2-30, 7-30, 10-30

ప్రకాష్-గుల్బర్గా సాదియా-పాలంగాణాబాద్

—మహేశ్వరీ రిలీజ్—

సంక్రాంతి శుభాకాంక్షలు !

నేడే చూడండి ! నేడే చూడండి !!

జయంతి పిక్చర్స్ వారి

శ్రీ కృష్ణార్జున యుద్ధము

నటీనటులు . ఎస్. టి. రామారావు ఎ. నాగేశ్వరరావు, బి. సరోజాదేవి.
గుమ్మడి నాగయ్య, ముక్కామల, ఎస్. వరలక్ష్మి. శ్రీరంజని (జూ)
మిక్కిలినేని. కాంతారావు ఛాయాదేవి, బాలసరస్వతి, చదలవాడ

నిర్మాత, దర్శకుడు : కె. వి. రెడ్డి, బి ఎస్. సి (ఆనర్స్)

ప్రభాత్ -హైద్రాబాద్ ప్యారడైజ్ -సికిందరాబాద్

రోజు 4 ఆటలు : 10-30, 2-00, 7-30, 10-45

ఎడ్వాన్స్ బుకింగ్ గలదు

రామా	మోహన్	హనుమాన్	సుందర్
వరంగల్	నిజామాబాద్	రాయచూర్	ఖమ్మం

—విజయా రిలీజ్—

నిరీక్షించండి !